నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023
WANAPARTHY
పేజీలు PAGES : 12

- పుట్టుకతో ఎవరూ అసామాన్యులు కారు
- వాల్మీకి జీవిత చరిత్ర ప్రతిఒక్కరికీ స్ఫూర్తి
- క్రీడాకారులకు ప్రోత్సాహం అందించిన రాష్ట్రం

8



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

## వాల్మీకి జీవితం ఆదర్శం

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



- వనపర్తిలో 10 వేల మంది ఓటర్లు
- ఓటు హక్కుపై యువత నజర్
- వచ్చే ఎన్నికల్లో ఓటేసేందుకు ఆసక్తి
- బీఆర్ఎస్‌కే మద్దతుగా నిలుస్తామని స్పష్టం

సెంటర్ స్ప్రెడ్‌లో..

## కొత్తకొత్తగా..

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో యువత ఓటునమోదు చేసుకున్నారు. వనపర్తి జిల్లాలో కొత్తగా 10,411 మంది యువతీ, యువకులు ఓటుహక్కు పొందారు. తెలంగాణలో బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మొదటిసారి ఓటు హక్కు కలిగిన యువత బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారు.

– వనపర్తి, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ)

# మొండిచేయి

## కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు

కాంగ్రెస్ 'హస్త'వ్యస్తంగా మారింది. అధిష్టానం 45 మందితో అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించడంతో పార్టీలో అసమ్మతి భగ్గుమన్నది. ఇప్పటికే మొదటి విడుత కేటాయింపులో టికెట్లు దక్కని వారి నుంచి ఆగ్రహజ్వాలలు రగులుతుండగా.. తాజాగా రెండో విడుతతో అసమ్మతికి ఆజ్యం పోసినట్లైంది. సర్వేల్లో గెలుస్తారని ప్రకటించిన వారి పేర్లు గల్లంతు కావడంతో ఆశావహులు నిరాశకు గురయ్యారు. జడ్చర్లలో ఎర్రశేఖర్‌కు, దేవరకద్రలో ప్రదీప్‌గౌడ్‌కు రెడ్ సిగ్నల్ ఇవ్వగా.. వనపర్తిలో మేఘారెడ్డికి, మక్తల్ సీటు ఆశించిన సీతమ్మకు ఊహించని షాక్ తగిలింది. దీంతో పార్టీ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్యారాచూట్ నేతలకు టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగం జనార్దన్‌రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తన జీవితంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్నారు. వెంటనే అభ్యర్థులను మార్చాలని అధిష్టానానికి అందరూ అల్టిమేటం జారీ చేశారు. గెలిచే సత్తా ఉన్నా.. తమకు టికెట్లు ఎందుకు కేటాయించలేదని నిలదీశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే అన్యాయం చేశారని ఆవేదన చెందారు. ఏది ఏమైనా వారికి మద్దతిచ్చేది లేదన్నారు. అవసరమైతే కాంగ్రెస్ రెబల్స్‌గా రేసులో ఉంటామని కొందరు చెబుతుండగా.. మరికొందరు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

- మహబూబ్‌నగర్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- ఎర్రశేఖర్, సీతమ్మ, ప్రదీప్‌గౌడ్, మేఘారెడ్డికి షాక్
- సర్వేల్లో గెలుస్తారన్న వారి పేర్లు గల్లంతు
- టికెట్లు కేటాయించకపోవడంతో తీవ్ర అసహనం
- అభ్యర్థులను మార్చాలని అధిష్టానానికి అల్టిమేటం
- రెండో విడుత టికెట్ల జాబితాతో ఆశావహుల నిరాశ
- రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..



- గెలిచే సత్తా ఉన్నా.. టికెట్లు ఎందుకివ్వలేదని ఎక్కడికక్కడ నిలదీత
- అన్యాయం చేశారని అసమ్మతి నేతల ఆగ్రహం
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరికలు
- చిన్నారెడ్డికి మద్దతిచ్చేది లేదన్న మేఘారెడ్డి వర్గం
- అయోమయంలో హస్తం పార్టీ శ్రేణులు



కొత్తకోట: బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## 30రోజులు పనిచేయండి ఐదేండ్లు సేవ చేస్తా..

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పథకాలపై ప్రజలకు వివరించాలి
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

8

## అభివృద్ధి కోసం ఆశీర్వదించండి

8

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- పెంట్లవెల్లిలో ఎన్నికల ప్రచారం